పేద కుటుంబాలకు వరం.. కల్యాణలక్ష్మి

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

మహబూబాబాద్, జూన్ 16 : పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాచికల్‌లో బస్ షెల్టర్ ప్రారంభం

నెల్లికుదురు: ప్రయాణికుల సౌకర్యార్థం విశ్రాంతి ప్రాంగణం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. తొర్రూరు లయన్స్ క్లబ్ బాధ్యులు గీతా-రాజేందర్ దంపతులు తమ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కాచికల్ గ్రామంలో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గల్లపల్లి ప్రభాకర్, కాసం లక్ష్మారెడ్డి, సత్యపాల్‌రెడ్డి, శ్రీనివాస్, ఇట్టే దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

అవసరార్థులకు అండగా 'లయన్స్'

తొర్రూరు, జూన్ 16: అవసరార్థులకు అండగా లయన్స్‌క్లబ్ సేవలు ఉండాలని రీజియన్ చైర్మన్ డాక్టర్ వీ శారద అన్నారు. పూర్వ గవర్నర్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి-గీతారెడ్డి దంపతుల వివాహ దినోత్సవం (గోల్డెన్ జూబ్లీ) సందర్భంగా ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్‌లు సేవే-మార్గం, సేవే లక్ష్యంతో పని చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ డాక్టర్ పీ కిరణ్‌కుమార్, అడిషనల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ రేగూరి వెంకన్న, జోన్ చైర్మన్ డాక్టర్ ఎస్ నాగవాణి, టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, కార్యదర్శి చింతల సురేశ్, కోశాధికారి వెలిదే సురేశ్‌కుమార్, చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్‌రెడ్డి, తొర్రూరు క్లబ్ కార్యదర్శి పెరుమాండ్ల రమేశ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పులి ముత్తిలింగం, ఎద్దు వెంకన్న, గొడిశాల రఘు, గొడిశాల నగేశ్, తోట రమేశ్, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అల్పాహారం అందిస్తున్న లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శారద

విద్యుత్ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలి

దంతాలపల్లి, జూన్ 16: గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈ ప్రవీణ్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. దంతాలపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈ కోరారు.

ట్రాన్స్‌కో సమస్యలపై నేడు ప్రజావాణి

తొర్రూరు, జూన్ 16: టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు సోమవారం విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని స్థానిక విద్యుత్ డీఈ మధుసూదన్ తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డివిజన్ కార్యాలయం, సబ్ డివిజన్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, సెక్షన్ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి, నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నర్సింహులపేటలో నాటిన పత్తి విత్తనాలకు నీటి తడులు ఇస్తున్న రైతులు

కరుణించవా..

- వరుణుడి కోసం అన్నదాతల ఎదురుచూపు
- దాటిపోతున్న కార్తులు, ఎండిపోతున్న పత్తి మొలకలు

నర్సింహులపేట, జూన్ 16 : రోహిణి కార్తె దాటిపోయింది. మృగశిర కార్తె సగానికొచ్చింది.. కానీ, కాలం మొదలు కాలె. దీంతో ఎండాకాలంలోనే దుక్కులు సిద్ధం చేసుకొని అడపాదడపా వచ్చిన వానలతో పత్తి గింజలు పెట్టుకున్న రైతుల్లో ఆందోళన మొదలైంది. వరుణదేవుడు మొఖం చాటేయడం, ఎండలు దంచి కొడుతుండడంతో మొలకెత్తిన కొద్దిపాటి పత్తి మొక్కలను కాపాడుకునేందుకు ఆపసోపాలు పడుతున్నారు. బావులు, బోర్లు ఉన్న రైతులు నీళ్లు పారించి ఎండిపోతున్న మొలకలను కాపాడుకుంటుండగా, నీటి వనరులు లేని రైతులు ఆకాశానికేసి ఎదురుచూస్తున్నారు. కరుణించవా.. వరుణదేవా అంటూ వేడుకుంటున్నాడు. ఇక దుక్కులు చేసి, అచ్చు తోలుకున్న రైతులు వాన పడితే గింజలు పెట్టేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారు.

వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతు,(ఇన్‌సెట్) నీరు లేక చనిపోతున్న మొక్క

ఆర్థిక సాయం అందజేత

కేసముద్రం, జూన్ 16: షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇటీల మండల కేంద్రంలోని సాయిరాం మెడికల్ షాప్ పూర్తిగా కాలిపోయింది. నష్టపోయిన షాపు యజమాని నరేశ్‌కు మండల మెడికల్ అసోసియేషన్, జిల్లాలోని మరి కొంతమంది మెడికల్ షాపు యజమానులు అండగా నిలిచారు. ఆదివారం ఆయనకు రూ.81వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్‌షాప్ యజమానులు శ్రీనివాస్, అలీ, సతీశ్, అనీల్, ఏకాంతం, రాజు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న మెడికల్ షాప్ యజమానులు

మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

గూడూరు, జూన్ 16 : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అజ్మీరా మల్లానాయక్ కుటుంబానికి అండగా ఉంటామని చక్రుతండా మాజీ సర్పంచ్ బానోత్ మంగాబాలాజీ నాయక్ అన్నారు. రెండు రోజుల క్రితం మల్లానాయక్ మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఉన్నారు. కాగా, ఆయన కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ మంగా బాలాజీ ఆదివారం రూ.10 వేలు, 50కిలోల బియ్యం అందజేశారు. మల్లానాయక్ కొడుకు చదువుకయ్యే ఖర్చును తాను భరిస్తానని మంగా బాలాజీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లింబానాయక్, నరేశ్, బీఆర్ఎస్ నాయకులు భగ్నా, శ్రీనివాస్, శ్రీహరి, సేవా, చందు, సురేశ్, బాలకిషన్, ఉమ, ధర్మ, బాసూ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం, నగదు అందిస్తున్న మంగా బాలాజీనాయక్

జాతీయ పురస్కారానికి ఎంపికైన రాకేశ్‌శర్మ

రఘునాథపల్లి, జూన్ 16: మండలంలోని కంచనపల్లికి చెందిన బత్తోజు రాకేశ్‌శర్మ అర్చక పురోహిత రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు తెలంగాణ సాంస్కృతిక సాహితీ బుక్ ఆఫ్ రికార్డు జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం హనుమకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగు సాంస్కృతిక సాహితీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ రావేసురారి పురస్కారాన్ని రాకేశ్‌శర్మకు అందించారు. సన్మాన గ్రహీత రాకేశ్‌శర్మ మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి అవార్డు అందించడం ఆనందంగా ఉందన్నారు. అవార్డు అందించిన ట్రస్టుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కో-చైర్మన్ సోనిక్యూస్, డాక్టర్ మాచర్ల గౌరీశంకర్ పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న రాకేశ్‌శర్మ

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాజీపేట, జూన్ 16: ఈ నెల 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. డీజిల్ కాలనీ చౌరస్తా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మసాగర్ గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు రొడ్డి శివకుమార్ (21) తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. వెంటనే అతడిని ఎంజీఎం దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. అతడి అక్క రాజకుమారి ఫిర్యాదు మేరకు ఎస్సై లవన్‌కుమార్ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రైతులకు పంట రుణాలు అందించాలి

పాలకుర్తి, జూన్ 16: వానకాలం సంబంధించి రైతులకు సకాలంలో పంట రుణాలు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వర్షకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు వెంటనే పంట రుణాలను అందించాలన్నారు. వ్యవసాయ సీజన్‌లో పంటలు సాగు చేసుకున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, పెట్టుబడికి డబ్బుల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. సన్న, చిన్న కారు రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్దకు అప్పుల కోసం వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నందున బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని సోమన్న కోరారు.

తొర్రూరు డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ ఎన్నిక

తొర్రూరు, జూన్ 16: మండల కేంద్రంలోని టీఎస్‌పీడీఏ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా తోట సంతోష్, ప్రధాన కార్యదర్శిగా హనుమాండ్ల మధుసూదన్‌రెడ్డి, కోశాధికారిగా వెన్నం వెంకట్, ప్రస్తుత అధ్యక్షుడు దొడ్డ రఘు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ విజయ్‌బాబు, తాటికొండ సతీశ్, కర్నె అనీల్, వెంపటి రమేశ్, రంగన్న, వంశీ, శంకర్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రతినిధులను సన్మానిస్తున్న సభ్యులు

ప్రైవేట్ దవాఖానల్లో ఆకస్మిక తనిఖీలు

నర్సింహులపేట, జూన్ 16 : ఎలాంటి విద్యార్హతలు లేకుండా కార్పొరేట్ స్థాయిలో మరిపెడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పలు ప్రైవేటు దవాఖానల్లో ఆదివారం వైద్య టాస్క్ ఫోర్స్‌టీం సభ్యులు డాక్టర్ వేములపల్లి నరేశ్‌కుమార్, యాంటీ క్వాకరి బృందం డా, వెంకటస్వామి తనిఖీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కొందరు రోగులకు అవసరం లేకున్నా ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించామన్నారు. యాంటీ బయోటిక్ ఇంజెక్షన్ల వల్ల రోగ నిరోధకశక్తి దెబ్బతితి ప్రాణాలు పోయే ప్రమాదముందన్నారు. నకిలీ వైద్యు డు వీరస్వామిపై ఎన్ఎంఎస్ చట్టం ప్రకారం కేసు నమోదుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మరిపెడలోని ప్రైవేట్ దవాఖానలో తనిఖీ చేస్తున్న డాక్టర్ నరేశ్

'నిందితుడిని కఠినంగా శిక్షించాలి'

నర్సంపేట, జూన్ 16: పెద్దపల్లి జిల్లాలోని ఓ రైస్‌మిల్లులో బాలికపై లైంగికదాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత డిమాండ్ చేశారు. ఆదివారం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో పట్టణంలో మహిళలు నిరసన తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మమత, శైలజా, మంజుల, యశోద, అరుణ, ఫర్వీనా, దివ్య, అమూల్య, శారద పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మహిళా ప్రతినిధులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-318953

WANTED

jobs Apply Now!

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.

NTW-7701

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తొర్రూరు: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు,

తొర్రూరు, జూన్ 16: తొర్రూరు పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1985-1986 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తమ చిన్ననాటి మిత్రులలో గతించిన 20 మందిని స్మరించుకుంటూ మౌనం పాటించారు. అనంతరం తాము చదివిన రోజుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెరుమాండ్ల రవిగౌడ్, మారిపెల్లి వెంకన్న, జీ దయాకర్‌రెడ్డి, సోమశేఖర్, కృష్ణారావు, రామ్మోహన్‌రెడ్డి, పులి నవీన్, సోమనర్సయ్యచారి, వీరన్న, వీరసోములు, ఇమ్మడి రాము, ఇమ్మడి గీతారాణి, వనజ, నిర్మలా రెడ్డి పాల్గొన్నారు.

కేసముద్రం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో..

కేసముద్రం: మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన 2003-04 విద్యా సంవత్సరం విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక వీసీబీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సరదాగా గడిపారు. తమకు విద్యనేర్పి ఉన్నత శిఖరాల్లో నిలబెట్టిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు స్వరాజ్‌బాబు, దుర్గాప్రసాద్, వీరయ్య, శ్రీనివాసాచారి, రామానుజాచారి, వెంకటయ్య, రాజవీరు, రమేశ్‌రెడ్డి, పూర్వవిద్యార్థులు రజాక్, సంతోష్, రహెమాన్, శ్రీను, రాజు, సురేశ్ పాల్గొన్నారు.

బయ్యారంలో ఆ 'పూర్వ' కలయిక..

బయ్యారం: మండలంలోని వెంకట్రామ్‌పురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 2002-2003 విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు రాంబాబు, వెంకన్న, కృష్ణమూర్తి, శ్రీధర్, సంజీవరావు, అనురాధ, సాధ్విమణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపేందర్, రాజు, భీముడు, వెంకన్న, రాందాస్, భాస్కర్, లక్ష్మణ్, కిస్టు సంతోష్, విక్రమ్, శ్రీను, సతీశ్, సురేశ్, సుధాకర్, రమేశ్, పద్మ, ఉమారాణి, ఉమా, కళావతి, వసంత, సునీత పాల్గొన్నారు.

దంతాలపల్లి జడ్పీహెచ్ఎస్‌లో..

దంతాలపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రామకృష్ణ, యాకయ్య, అశోక్, తిరుమల్లేశ్, శ్రీశైలం, నాగమణి, సురేశ్, వనజ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: గురువులతో పూర్వ విద్యార్థులు



బయ్యారం: కలుసుకున్న పూర్వ విద్యార్థులు

దంతాలపల్లి: సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

దరఖాస్తుల ఆహ్వానం

కరీమాబాద్, జూన్ 16: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (ఎన్ఐఎఫ్‌డీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న ఫ్యాషన్, ఇంటీరియర్ డిజైనింగ్, ఫొటోగ్రఫీ వంటి వృత్తి విద్యా డిప్లొమా, డిగ్రీ అడ్వాన్స్ డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆర్థికంగా వెనుకబడి, ఆసక్తి ఉన్న వారు మెరిట్ స్కాలర్‌షిప్ టెస్టు ద్వారా ఫీజులో రాయితీ పొందొచ్చునని సంస్థ డైరెక్టర్ రాముయాదవ్ తెలిపారు. ఈ నెల 22, 23వ తేదీల్లో గ్రాండ్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్టు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 20లోగా 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. వివరాలకు www.nifdindia.in వెబ్‌సైట్ లేదా 9030610033, 9849167839 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

'పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి'

బచ్చన్నపేట, జూన్ 16: పేదలకు స్థలాలిచ్చి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలని సీపీఎం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని గోపాల్‌నగర్‌లోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 174లో శనివారం సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేశారు. గమనించిన పోలీసులు, రెవెన్యూ అధికారులు గుడిసెల వద్దకొచ్చి వాటిని తొలగించాలని కోరారు. దీనిపై సీపీఎం నాయకులు స్పందిస్తూ గుడిసెలను తొలగించే ప్రసక్తే లేదని, పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం కొందరు పేదలు వచ్చి కర్రలు పాతి గుడిసెలు వేశారు.

ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

మహదేవపూర్, జూన్ 16 : ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాదర్ల గట్టయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తిస్తూ ప్రభుత్వం గుర్తింపుకార్డులను ఇవ్వాలన్నారు. ఉద్యమకారుల కోసం ప్రత్యేక సంక్షేమబోర్డు, ఉచిత బస్‌పాస్‌లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో పోలీస్ కేసులు ఉన్న వారితో పాటు ఉద్యమంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలన్నారు.